C-AVZ-O-UMLB

TELUGU

CS (Main) Exam.2015

Paper II

(LITERATURE)

*Time allowed : **Three** Hours*

*Maximum Marks : **250***

Question Paper Specific Instructions

Please read each of the following instructions carefully before attempting questions :

*There are **EIGHT** questions divided in **TWO SECTIONS**.*

*Candidate has to attempt **FIVE** questions in all.*

*Questions no. **1** and **5** are compulsory and out of the remaining, any **THREE** are to be attempted choosing at least **ONE** from each section.*

The number of marks carried by a question / part is indicated against it.

*Answers must be written in **TELUGU (Telugu Script)**.*

Word limit in questions, wherever specified, should be adhered to.

Attempts of questions shall be counted in sequential order. Unless struck off, attempt of a question shall be counted even if attempted partly. Any page or portion of the page left blank in the Question-cum-Answer Booklet must be clearly struck off.

Optional Province · optionalprovince.com

SECTION A

Q1. ఈ క్రింది పద్య భాగాలను సూచించిన విధంగా వ్యాఖ్యానించండి : *10×5=50*

(a) క్రింది పద్యంలో స్త్రీ మానసిక వేదనలో సమాజ స్వరూపాన్ని పరిశీలించండి.

'తడయక పుట్టిన నాఁడ తల్లిచేఁ దండ్రిచే విడువఁ
బడితి; నిప్పుడు పతి చేతను విడువఁ బడియెద నొక్కొ !
నుడువులు వేయు నింకేల ? యిప్పాటి నోములు తొల్లి
కడఁగి నోఁచితిని గా కేమి' యనుచును గుందె డెందమున.

(b) క్రింది పద్యంలో పుత్రుని మానసిక సంక్షోభాన్ని కరుణరసాత్మక దృష్టితో విశ్లేషించండి.

అరుణగభస్తి బింబ ముదయాద్రిపయిం బొడతేర గిన్నెలోఁ
చెరుఁగును వంటకంబు వడపిందియలుం గుడువంగఁ బెట్టుని
ర్భర కరుణాధురీణ యగు ప్రాణము ప్రాణము తల్లి యున్నదే ?
హర హర ! యెవ్వరింకఁ గడుపారఁగ బెట్టెద రీప్సితాన్నముల్.

(c) క్రింది పద్యాన్ని చదివి స్త్రీ మానసిక ధోరణిని వివేచించండి

అకటా ! యేమని దూఱుదాన మిము ? నాథా ! వేగు జామయ్యెఁ, బొం
దికగాఁ బాదము లొత్త రమ్మనుట గానీ ! యొంటి యేమో కదా !
నికట క్షోణికి నేఁగుదెమ్మనుట గానీ ! కొంత నెయ్యంపుఁ బూ
నికతోఁ గన్నులు విచ్చి చూచుటయ కానీ, తేదు మొక్కింతయున్.

(d) క్రింది పద్యాన్ని ఔచిత్య దృష్టితో విశ్లేషించండి.

కదలకుమీ ధరాతలను కాశ్యపిఁ ఒట్టు ఫణీంద్ర భూవిషా
స్పదులను ఒట్టు కూర్మను రసాతల భోగిఢులీకులీశులన్
వదలక పట్టు ఘృష్టి ధరణీఫణి కచ్ఛపపోత్రి వర్గమున్
బొదువుచుఁ ఒట్టుఁడీ కరులు భూవరుఁడీశుని చాపమెక్కిడున్.

Optional Province · optionalprovince.com

(e) క్రింది పద్యం ఆధారంగా నిర్గుణ తత్త్వాన్ని తెలియజేయండి.

పురుషాకృతిగ నిన్ను గుఱుతు బట్టగరాదు
స్త్రీ మూర్తి వనుచును జెప్పరాదు
పరగనపుంసక భావమెన్నగరాదు
రూపంబు గల్గు టెఱుంగరాదు
గుణవంతుడ వటంచు గణుతింపగా రాదు
మర్యాద దెలియ నేమతికి రాదు
కులజుడ వనుచు నిక్కువముగ జెప్పగ రాదు
స్థలమెక్కడనొ కాని తెలియరాదు
వస్తు నిర్దేశ మొనరింప వశముగాని
నిన్ను వర్ణింపరాదయా నిశ్చయముగ
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమతజీవ, శ్రీకాకుళాంధ్ర దేవ !

Q2. (a) శ్రీకృష్ణ రాయబార ఘట్టంలో ద్రౌపది ఆవేదనను, కృష్ణుని ఓదార్పులోని ఔచిత్యాన్ని చర్చించండి. *20*

(b) మేనక, శకుంతల పాత్రల ప్రతిఘటనను విశ్లేషించండి. *20*

(c) ఆంధ్ర నాయక శతకంలో నిందాస్తుతి లక్షణాన్ని ఉదాహరించండి. *10*

Optional Province · optionalprovince.com

Q3. (a) కళాపూర్ణోదయంలో సామాజిక దృక్పథాన్ని పరిశీలించండి. *20*

(b) మొల్ల రామాయణంలో రాముని వర్ణించిన తీరు ఎటువంటిది ? *20*

(c) సోమిదమ్మ పుత్ర వాత్సల్యాన్ని వ్యక్తీకరించండి. *10*

Q4. (a) ఆంధ్ర మహాభారతంలో శ్రీకృష్ణ రాయబార ప్రాముఖ్యాన్ని విశదపరచండి. *20*

(b) మొల్ల పాటించిన నవీన కల్పనలను విపులీకరించండి. *20*

(c) దుష్యంతుని మనస్తత్వాన్ని విశ్లేషించండి. *10*

Optional Province · optionalprovince.com

SECTION B

Q5. క్రింది కవితా భాగాలను సూచించిన రీతిలో విశ్లేషించండి : *10×5=50*

(a) "ఆంధ్ర ప్రశస్తి పూర్వాంధ్ర ధరాధి నాయక కథా మంజూషికా రత్నగాథా పద్యావళితో నిండినది." క్రింది పద్యాన్ని ఆధారంగా చేసుకొని నిరూపించండి.

ఇమ్ముగఁ గాకుళమ్ము మొదలీ వటకుంగల యాంధ్ర పూర్వరా
జ్యమ్ముల పేరు చెప్పిన హృదంతర మేలొ చలించిపోవు నా
ర్ద్రమ్మగు చిత్త వృత్తుల పురాభవ నిర్ణయమేని నెన్నిజ
న్మమ్ములుగాఁగ నీ తనువునన్ బ్రవహించునొ యాంధ్ర రక్తముల్.

(b) క్రింది కవితా పంక్తులలో కనిపించే ప్రతీకాత్మకతను వ్యాఖ్యానించండి :

నేను సైతం
ప్రపంచాగ్నికి
సమిధ నొక్కటి ఆహుతిచ్చాను !
నేను సైతం
విశ్వసృష్టికి
అశ్రు వొక్కటి ధార పోశాను !
నేను సైతం
భువన ఘోషకు
వెర్రి గొంతుక విచ్చి మ్రోశాను !

Optional Province · optionalprovince.com

(c) క్రింది పద్య రచనా శైలిని పరిశీలించండి.

కలరు కళా సముద్రములు గట్టులు రాయగ నీదినట్టి ధీ
విలసితులైన పండితులు పెక్కురు వేదపురాణ శాస్త్రముల్
బలకిన సత్క వీశ్వరుఁడు వ్యాసమునీంద్రుడు శిష్యకోటితో
మెలగెఁ నొకప్పుడుండు నట మేచక కంఠుడు విశ్వనాథుఁడై.

(d) క్రింది కవితా పంక్తులను సౌందర్య కళా దృష్టితో వివేచించండి.

నవ్వపోదురు గాక నా కేటి సిగ్గు ?
నా యిచ్చయే గాక నా కేటి వెరపు ?
కల విహంగమ పక్షముల దేలియాడి
తారకామణులలో తారనై మెరసి
మాయ మయ్యెదను నా మధురగానమున !
నవ్వి పోదురుగాక నాకేటి సిగ్గు ?
మొయిలు దోనెలలోన పయనం బొనర్చి
మిన్నెల్ల విహరించి మెరపునై మెరసి
పాడుచు చిన్ననై పడిపోదు నిలకు
నవ్వి పోదురుగాక నాకేటి సిగ్గు ?
తెలిమబ్బు తెరచాటు చెలి చందమామ
జతగూడి దోబూచి సరసాల నాడి
దిగిరాను దిగిరాను దివి నుండి భువికి
నవ్వి పోదురుగాక నాకేటి సిగ్గు ?

Optional Province · optionalprovince.com

(e) క్రింది గేయ పాదాలలో ఔచిత్య అలంకార శోభను విశ్లేషించండి.

లకుమ ఒకప్పుడు నదిపో
లిక పొంగులు వోయినపుడు
ప్రభువే రత్నాకరుడై
పరిరంభమున ముంచును
ఆమె విపంచికయైతా
దాత్మ్యమున మ్రోయునపుడు
ప్రభువు వాయమ తనూవల్లి
పై పాణితలమ్ముంచును.

Q6. (a) మీ పేరేమిటి కథను ఆధారంగా చేసుకొని ఆనాటి మత వైషమ్యాల తీరు తెన్నులను వివరించండి. *20*

(b) వేంగపుర వైభవాన్ని విశ్వనాథవారు వర్ణించిన విధానాన్ని వివరించండి. *20*

(c) 'నాదు కన్నీటి కథ సమన్వయము సేయ నార్ద్ర హృదయంబు కూడ కొంతవసరంబు' గబ్బిలంలోని వస్తుతత్వంలో సమన్వయించండి. *10*

Q7. (a) 'శ్రీ శ్రీ అందరి బాధనూ తనలో పలికిస్తాడు' అనుశీలించండి. *20*

(b) 'కృష్ణ పక్షం' ఆధునిక కవిత్వావిష్కారానికి ఎంతవరకు కారణమవుతుందో వివరించండి. *20*

(c) కర్పూరవసంతరాయలులో లకుమాదేవి పాత్ర విశిష్టను అనుశీలించండి. *10*

Q8. (a) అల్పజీవి నవల ఆధారంగా మానవ ప్రవృత్తులను పరిశీలించండి. *20*

(b) శారద లేఖలలో చిత్రించిన మహిళా చైతన్యాన్ని వివరించండి. *20*

(c) ఎన్.జి.ఓ. నాటకంలో ప్రతిబింబించే అభ్యుదయ భావాలను విశదీకరించండి. *10*

Optional Province · optionalprovince.com